ప్రకాశం జిల్లా                                                                                    తేది:16.03.2026

బస్సు ప్రయాణంలో దొంగిలించిన 120 గ్రాముల బంగారం కేసును చాకచక్యంగా ఛేదించిన ప్రకాశం జిల్లా పోలీసులు

క్రైమ్ నెంబర్ 573/2025 U/S 303(2) BNS ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్, ఒంగోలు, నేరం జరిగిన తేది:02-09-2025 at 21:45 hrs

నేరం జరిగిన స్థలం*: వశిష్ట ఫ్యామిలీ రెస్టారెంట్,సౌత్ బైపాస్  రోడ్డు,ఒంగోలు

ఫిర్యాది*:బోయిన హిమబిందు w/o బాబూరావు(36సం), కమ్మినేనివారిపాలెం గ్రామం , బల్లికురవ మండలం,బాపట్ల జిల్లా.

రికవరీ*: మొత్తం:120 గ్రాములు సుమారు వాటి విలువ 9 లక్షలు

నిందితుల వివరాలు*: 1) ఫిరోజ్ S/o సాబిర్ (35 సం), కంజర్  ఉకాల్డ్ గ్రామం, మనవర్  తాలూకా, దార్ జిల్లా, మధ్యప్రదేశ్.

2) హైదర్ S/o వయసు 42 సంవత్సరాలు. కులం : ముల్తాన్ ముస్లిం కంజర్ ,పగరపట్ట గ్రామం, ధర్మపురి తాలూకా, దార్ జిల్లా ,మధ్యప్రదేశ్.

*కేసు వివరాలు*:బెంగళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న దంపతులు తమ స్వగ్రామమైన కమ్మినేని వారి పాలెం గ్రామానికి సెలవుల నిమిత్తం వచ్చినారు. దినం 02.09.2025 రాత్రి సుమారు 8:30 గంటలకు వారు OD07 BA 3244 నంబరు గల బస్సులో బెంగళూరుకు బయలుదేరినారు. ప్రయాణ మధ్యలో రాత్రి సమయంలో బస్సు ఒంగోలు సౌత్ బైపాస్ వద్ద ఉన్న వశిష్ట ఫ్యామిలీ రెస్టారెంట్ వద్ద భోజనం కొరకు ఆపగా, ఫిర్యాది మరియు ఆమె భర్త భోజనం చేయుటకు బస్సు నుండి క్రిందకు దిగినారు. భోజనం అనంతరం సుమారు 15 నిమిషాల తరువాత వారు తిరిగి బస్సు ఎక్కి తేది: 03.09.2025 ఉదయం సుమారు 9:00 గంటలకు వారు బెంగళూరు చేరుకున్నారు. అనంతరం ఇంటికి వెళ్లి నగలను బీరువాలో పెట్టుటకు నగల బ్యాగ్ను తెరిచి చూడగా అందులో ఉన్న సుమారు 120 గ్రాముల బంగారం కనిపించలేదు. వారు బస్సులో మరియు తమ సామాన్లలో వెతికినప్పటికీ ఆ నగలు కనిపించకపోవడంతో, ప్రయాణ సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బంగారం దొంగతనం చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినారు.

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు ఒంగోలు టౌన్ డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు గారి పర్యవేక్షణలో ఒంగోలు తాలూకా సీఐ టి.విజయ్ కృష్ణ మరియు వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అన్ని కోణాలలో దర్యాప్తు చేసి కంప్లైంట్ ప్రయాణిస్తున్న బస్సులు సీసీ కెమెరాలు ఉన్నందున , సిసి ఫుటేజ్ సేకరించి ముద్దాయిలను ఆచూకీ కనుగొనడం జరిగింది. మధ్యప్రదేశ్ ధార్ జిల్లాకు చెందిన వారి వద్ద సొమ్ము రికవరీ చేసి, వారికి నోటీసులు అందచేసినారు. రికవరీ చేసిన బంగారు ఆభరణాలను ఫిర్యాదుకు జిల్లా ఎస్పీ గారు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేసినారు.

జిల్లా ఎస్పీ గారు బస్సులో ప్రయాణం చేసే సమయంలో తమ విలువైన ఆభరణాలు మరియు నగదు విషయంలో ప్రయాణికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ట్రావెల్ బస్సులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఈ దొంగతనం కేసులో ప్రతిభ కనపరిచిన ఒంగోలు టౌన్ డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ టి.విజయ్ కృష్ణ, ఎస్ఐ యల్. రామకృష్ణ. హెడ్ కానిస్టేబుల్స్ *SK* అన్వార్ భాష,కె.రామకృష్ణ, ఆర్ రాంబాబులను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

